## సంక్రాంతి కథల పోటీలో రు. 116/- కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

*ఒకరి గుండెల్లో సుఖం పంటలు యెందరి గుండెల్లోనో దుఃఖం మంటలు అయినప్పుడు ఆ సుఖం బూడిదగాకే మవుతుంది?*

ఈ కథ నిన్నటిదా? మొన్నటిదా? పాతికేళ్ళ క్రిందటిది. ఇన్నేళ్ళు ఎలా గడిచిపోయాయో చూస్తుంటే ఆశ్చర్యమనిపిస్తుంది. పచ్చటి తమలపాకుల్లా కళకళ్ళాడే కలలు ఎలా కాలిపోయాయో, ఎలా కమిలి వాడిపోయాయో ఆలోచిస్తుంటే ఏడుపొస్తుంది.

చావిడీమీద స్తంభానికానుకుని కూర్చున్న గున్నమ్మగారు ఒక్కసారి పైటకొంగుతో కళ్ళొత్తుకున్నారు.


విశాలమైన చావిడే. ఏనుగుకాళ్ళలా దృఢమైన స్తంభాలు. పదిమంది పట్టి లాగితేకాని రాని సింహద్వారం, అది దాటితే అటూ ఇటూ అశోకంచెట్లు పాతిక, దాన్తర్వాత రాజులందరూ మధ్యాహ్నంవేళ తీరుబడిగా కూర్చొని బాతాఖానీకొడ్డానికి వీలుగా కొంజా, అది దాటితే వరసగా పెద్ద గదులు ఐదూ ఆ వెనక చిన్న చిన్న గదులు, మళ్ళీ వరండా, కందాయిల్లు.... విశాలమైన పెరడు.

అరుగుమీద నుంచి చూస్తే అన్నీ కన్పిస్తున్నాయి గున్నమ్మగారికి. ఒకప్పుడు ఇవన్నీ ఎలాగుండేవి? సిరి తాండవించేది. అద్దంలో ముఖం చూసుకున్నట్లుగా నేలమీద ముఖం చూసుకోవచ్చన్నట్లుండేవి. ఏదీ ఆ కళ. పెచ్చు లూడిపోయిన గోడలు దిక్కుమాలిన బ్రతుకుల్లాగా, జారిపోయిన బొంకులు దిబ్బలు పేరుకుపోయిన అహంకారంలాగా. చూరుని పట్టుకొని వేలాడుతున్న గబ్బిలంలా దరిద్రం. పేరుకే దివాణం- తాండవిస్తున్నది మాత్రం గంపెడు దుఃఖం. కాగడావేసి వెతికినాకనబడని సంస్కారం. పెద్ద చెరువు కుళ్ళులాంటి బతుకులు.

ఒక్కసారి ఆమెకు రాజుల బ్రతుకులంటే అసహ్యం వేసింది. కోపం కూడా వచ్చింది. దగా పడిన చేతకానితనానికి దుఃఖం వచ్చింది. ఏడ్చినంతసేపు వూపిరి బిగపట్టుకుని ఏడ్చిందావిడ.

ఆ సమయంలో ఆ లోగిలి అతి ప్రశాంతంగా నిశ్శబ్దంగా వూబిలాగా వుంది. గాలి లేకపోవడం వలన కదలకండా నిలబడిన అశోకం చెట్లు పహరా కాస్తున్న కానిస్టేబుల్ సైనికుల్లా వున్నాయి అరుగు మీంచి చూస్తుంటే లోగిలి పడుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఏనుగులాగా వుంది. కోపం వచ్చిన రాజుగారి చూపుల్లా అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలు వాడిగా, వేడిగా వున్నాయి. ఆ కాంతి పడి మెరుస్తున్న నేల యెండమావిలాగా వుంది. బక్కచిక్కిన మెసూరెడ్లు ఎడారిలో ఒంటెల్లాగావున్నాయి.

గున్నమ్మగారు చావిడీ మీంచి లేచి మధ్య గదిలో కొచ్చారు. ఆ గదిలో ఎడమవైపుకో నిలువెత్తు ఛాయాచిత్రం, కుడివైపుకో నిలువెత్తు ఛాయాచిత్రం వించో బెట్టిన మనుషుల్లాగా వున్నాయి. మొదటిది పెద్దరాజుగారిది. రెండోది ఆయన బావాజీ గారిది. పెద్దరాజుగారి ఫొటో ఆయన పాతికేళ్ళ నాటిది. ఆయన అప్పుడెలా దర్జాగా వున్నారో ఇప్పుడూ అలాగే వున్నారు. కానీ వయసులో తేడా. అప్పట్లో ఆయన



### పరిచయం

### దాట్ల దివాణం

ఆ రోజు ఒంటరితనం చీకట్లో వుక్కిరి బిక్కిరిగా ఐనరోజున నాకు తెలీని ఏదో ఒకటి రాయాలని కలంపట్టింది పది సంవత్సరాల కిందట మిత్రుడు కె. ఎన్. వై. పతంజలివల్ల.

కథలమీద నా కింత మమకారం పెరిగి, నేనో కథకుడిగా తయారయింది 'చాసో'గారి వల్ల

సాహిత్యం పట్లా, జీవితంపట్లా నన్నెంతో వుత్సాహంగా నడిపించిన మా విజయనగరం సంస్కృత కళాశాల వెన్నెల ముంగిలీ, శ్రీ కె. వి. నర్సింహాచార్యులు మాస్టారూ.... శ్రీ జి సాంబశివరావు మాస్టారూ.

ఐదేళ్ళకిందట నాలో నేనే గింజుకుని రాసిన దివాణం కథకి వుత్తేజం శ్రీ పూసపాటి కృష్ణంరాజు.

జీవితంలో దగాపడి. కృత్రిమ విలువల కోసం, సంపెంగ నూనెలు పూసుకుంటున్న వూబిలో బతికి, మానసికంగా ఆ 'వ్యవస్థ'కి బలైపోయిన మా 'అమ్మయ్య' శ్రీమతి సీతాదేవి ఈ దివాణం కథల్లో ప్రవహించే విషాదానికి కారణం.

ఐదేళ్ళ మునుపు "ఆంధ్రజ్యోతి" వార పత్రికలో ఈ దివాణం మొదటి కథని ప్రచురించి, నా చేత ఈ కథలు రాయిస్తున్న అభిమానానికి నా కళ్ళల్లో "నీలి" నీడల కృతజ్ఞత

భీమిలి సముద్రం ఇసక పర్రలమీద పాకుని ఎర్రమట్టి దిబ్బల్ని చూడ్డమంటే ఇష్టం. అపుడు చేతిలో ఏ 'చలమైనా వుంటే మరీ ఇష్టం. ఆ పక్కన కొత్త కొత్త విషయాలు చెప్పే 'కొత్తపల్లి' అన్నా, ప్రెకాషన్నా, వర్మన్నా, మధూ చక్రవర్తి అన్నా, కమల్ సాహూ అన్నా నాకెంతో ఇష్టం.... ఇష్టం....

ఈ రాక్షసపు గోడమీది క్రీనీడలు నావేనని.... వ్యక్తిగతంగా ఎవర్నీ ఉద్దేశించి రాసినవి కావని....

— దాట్ల బాబు

వున్నాయి. అటు ఆంజనేయస్వామి కోవి ల్లోంచి గంటలు జయగంటల్లా వినబడు తున్నాయి. ఆ సమయంలో పెద్దరాజుగారు గది కిటికీలోంచి బైటకు తొంగి చూశారు మామూలుగా.

పెరటో వరసగా కాశీగోవులు ముసల్లా



# దివాణం రాచసాలు-రాక్షసాలు

దాట్ల నారాయణమూర్తిరాజు

పండిన పంచరపనస పండులా వుండేవారు. ఎత్తుకి తగ్గ ఎత్తు. విశాలమైన నుదురు కొనదేలిన ముక్కు. భారీ వక్షస్థలం. పొడవాటి చేతులు. చాలా ఆరోగ్యంగా మామూలు మగవాళ్ళు కూడా మరోమాటు చూచేట్టుగా వుండేవారు. వాళ్ళ బావాజీ శ్రీమాన్ పూసపాటి కాశ్యప నరేంద్రులు విజయనగరం సంస్థానంలో దివాన్‌గా పన్జేసేవారు అదేగాక గజపతుల వారికి నెచ్చెలి, బంధువు వారి హయాం అంతా ఆనంద్రపదంగానూ, విజయనగ రాన్ని విద్యల నగరంగా, సంగీత సాహిత్య కళా నిలయంగా తీర్చిదిద్దడానికి కృషి చేశారు. అప్పటికి పెద్దరాజుగారు చాలా చిన్నవారు. వారు వారణాసిలో సంస్కృతం అభ్యసించేరు. మద్రాసు పచ్చయప్ప కళా శాలలో ఆంగ్లాన్ని నేర్చుకున్నారు మిగతా సాహిత్యంలో మంచి అభిరుచి. సంగీతంలో ప్రవేశం, అప్పట్లో ఆయన శ్రీ ద్వారంవారివద్ద ఫిడేలు వీణా వెంకన్న గారివద్ద వీణను నేర్చుకున్నారు. మంచి చిత్రకారులు

పెద్దరాజుగారి పేరు భగీరథవర్మగారు. ఇప్పటితరానికి ఆయనపేరు ఎవరికీ తెలీదు అందరూ పెద్దరాజుగారనే పిలుస్తారు. పెద్ద రాజుగారు భగీరథవర్మ రూపంలో వున్న ప్పుడు ఆయనవి చిత్రమైన అలవాట్లు. చదువు సమయంతప్ప మిగతా సమయాల్లో ఆయన అయోధ్యా మైదానంలో గుర్రపు స్వారీ చేసేవారు.

స్వారీ అయిపోయాక ఆయన సంస్కృత కళాశాల వీధిలోంచి వెళ్తుంటే అమ్మాయిలందరూ తొంగి, తొంగిచూసి, ఆయన అందానికి పరవశించిపోయేవారు కానీ ఆయన ఏ అందంవేపూ కన్నెత్తి చూసేవారు కారు.

కానీ—

ఓ రోజు ఉదయం.

అప్పుడే సూర్యోదయం అయింది. బ్రాహ్మణ కోనేట్లో స్నానాలు చేస్తున్న ... వేదమంత్రాలు హాయిగా వున్నాయి పనివాడిచేత పాలు తీయిస్తూ నిలబడిందో అమ్మాయి అంతకుపూర్వం ఆ అమ్మాయిని ఎక్కడా చూడలేదు పెద రాజుగారు

అప్పుడె సంస్కృత సాహిత్యం పరిచయమౌతున్న కొత్త రోజులు. ఆ అమ్మాయి 'మహాశ్వేత'లానూ, 'మాళవిక'లానూ వున్నట్టనిపించింది. పూతరేకుల్లోని తెల్లదనాన్నీ, కాగిన పాల లోని లావణ్యాన్నీ తీసి పోతపోసినట్టుగా అంచక్కా వుందా అమ్మాయి. క్షణకాలం మెరిసి, జాబిలిరేకలా మాయమైపోయింది.

గబగబా పెద్దరాజుగారు మేడ దిగి విశాలమైన వరండాలోంచి మధ్య గదిలో కొచ్చారు. అక్కడ వారి అమ్మయ్య కని పించి ఆశ్చర్యపోయేరు.

"ఏం భగీ....ఇంత ఉదయం....ఇలా వచ్చేరు...."

సమాధానం చెప్పలేకపోయారు భగీ రథ వర్మ

కానీ దూరంగా తరతరాల ... కన్యల అందమంతా కలగలుపుకున్న అందానికి ప్రతినిధిలా ఆ అమ్మాయి, వెనక్కి తిరిగి వచ్చేవారు.

తారల ఫొటోలు

శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని. సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. పయనాశార్. ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు, మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి.!
వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....! ఫొటోతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.
దాసరివారి వీధి * విజయవాడ-2.

తెలుగు తెరకు
మరో తెలుగు
హీరో "సుమన్"
పరిచయం!

హిమబిందు కలర్

నిర్మాత-నిర్వాహక: ఎ.సి. గణేశన్
సంగీతం: ఇళయరాజా
ఆంధ్రా: విజేత పిక్చర్స్
VAANI KRISHNA ADS

మీకు బేబి, బాబు కావాలా



స్త్రీ సంజీవి నెం2 సంతాననిధి

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయంవీధి, తెనాలి-2. | 2 వ లైను, కేదారేశ్వరపేట విజయవాడ-3.

ఆ తర్వాత ఆయన వాకబు చేశారు. ఆ అమ్మాయి దివాణంలోనే పనిచేస్తున్న వత్సవాయి సన్యాసిరాజుగారి కుమార్తె అని తెలిసింది.

ఒకసారి భగీరథ వర్మగారు గున్న మావిడితోట విశ్రాంతి గృహంలోకి సరదాగా వెళ్ళేరు కొంత సేపు ఆయన అలా అలా విహరించి వచ్చే సమయంలో ముని గోరింట మొక్కల దగ్గర మరి కొంత మంది అమ్మాయిలతో సన్యాసిరాజుగారి కుమార్తె.

మాట్లాడుదామనిపించింది. కానీమిగతా అమ్మాయిలు. చాలా సేపు ఎదురుచూశారు. ఏకాంతంగా కలుద్దామని. కానీవీలవలేదు ఆ అమ్మాయి చూసిందో, చూడలేదో తెలీదుకానీ వెళిపోయింది.

మూడోసారి ఆమెను ఓ వివాహంలో చూసేరు. తమకు చాలా బంధువులు. తండ్రిగారికి తీరుబడిలేదు. తమని వెళ్ళమన్నారు. ఇష్టంలేకపోయినా ఆ పెళ్ళికి వెళ్ళక తప్పింది కాదు

ముహూర్తం సమయం తప్పించి మిగతా సమయం ఆయన పై డాబాపై విహరిస్తూ గడిపేరు.

మాఘ రాత్రి.

వెన్నెల పున్నాగ పువ్వల్లా వున్నది.

ఎదురు డాబాపై చూసి ఆశ్చర్యపోయారు భగీరథవర్మ.

పిట్టగోడనానుకుని రూపుదాల్చిన వెన్నెల కన్నెలా సన్యాసిరాజుగారికుమార్తె ఆ డాబాకి, ఈ డాబాకిమధ్య పిట్టగోడఅడ్డు.

"మీ పేరు...." జవాబునాశిస్తూ అడిగేరు రాజుగారు.

కొంత సేపు మౌనం, మళ్ళీ అడుగుదామనుకుంటుండగా....

"సుందరం."

వెదురు బొంగులోని గాలి సోకినప్పుడు పలికిన రాగంలా, వెన్నెల కెరటాల్లో తేలిన ఆ మాటలకు పొంగిపోయేరు.

రెండో ప్రశ్న వేయబోయారు. కానీ వెనుదిరిగి గబగబా వెళిపోతున్నపుడు కదిలిన సుందరం పాదాల బంగారు పట్టీల శబ్దం. సన్నగా రెమ్మని కదిపినప్పుడు జారిన పూల శబ్దంలా విన్పించింది.

అలా చాలాసేపు రాజుగారు వెన్నెల క్రీడ జరిపాక ఇహలోకంలోకి వచ్చేరు.

తుని కుమార్రాజాగారి వివాహానికి దివాణం అంతా తరలి వెళ్ళింది. మొదట్లో భగీరథ వర్మ కూడా వెళ్దామనుకుని ఎందుకో మానీసేరు.

ఆ రోజున గుర్రపుస్వారీ చేసొచ్చాక స్నానానికి సిద్ధమయారు. మామూలుగా పంచి గంధం చెట్టువెపుకి చూశారు. చెట్టు కింద గంధపు బొమ్మలా సుందరం.

"మీరు వివాహానికి వెళ్ళలేదా...."

ఆ అమ్మాయి తడబడింది. అప్పుడే దగ్గర్నించి ఆమెను చూశారు భగీరథవర్మ.

వంకీలు తిరిగిన జుట్టు, పిరుదులదాటిన జడ, చెవులకి దుద్దులు, ముక్కుబుడక. ఒంటిప్రేటి బంగారం గొలుసు, జరీ ఎర్రంచు తెల్లచీర- అందం విలువ యెవరికైనా తెలిస్తే ప్రపంచాన్ని తాకట్టు పెట్టి ఆమెను దక్కించుకోడానికి ప్రయత్నిసాడు. మొగల్ కన్నెల్ని తను చూసి యెరగడు. కానీ ఆమెను చూస్తున్నపుడు కనిపించని మొగల్ కన్నెల్ని చూస్తున్నట్టనిపించింది. రవివర్మ చిత్రాల్లోని నాయిక ప్రాణం పోసుకుని నడచి వచ్చినట్టనిపించింది.

"ఒక్కసారి మా బసకి రండి...."

వెళిపోతూ ఆహ్వానించారు.

భగీరథవర్మ వూహించలేదు. కానీ ఆయన గది ముందుకొచ్చి సుందరం నిలబడినపుడు ఏం తోచలేదు.

"రండి...." ఆహ్వానించారు.

సుందరం సుతారంగా నడుచుకుంటూ వెళ్ళి పట్టు పరుపుమీద కూర్చున్నారు.

ఆమె కూర్చుని బొటనవ్రేలితో నేల మీద గీతలు గీస్తోంది. ఆమె తలలో ఎన్నెన్నో ఆలోచనలు తనకు తెగింపెలా వచ్చిందోనని- ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు.

ఆ పరిచయాన్ని భగీరథవర్మ ముందుకి జరిపేరు. వారానికోసారి గులాబీతోటలోనున్న విడిది గృహంలో కలిసేవారు.

ఆ రోజు రాత్రి వెన్నెల నెమలి విప్పిన పురిలా వుంది. ఆ వెన్నెట్లో వరండా మీద నిలబడ్డ పాలరాతి బొమ్మలు స్నానం చేస్తున్నట్టుగా వున్నాయి. ఆ బొమ్మల మధ్య పాలరాతి చపటా మీద సుందరం కూర్చున్నారు. ఆమె ఒడిలో తలాన్చుకుని కాళ్ళు చాపుకుని భగీరథవర్మ తన్మయతతో కళ్ళు మూసుకున్నారు.

"చెప్పండి...." నిద్రలో మాట్లాడుతున్నట్టుగా అన్నారు భగీరథవర్మ.

మాట్లాడలేదు సుందరం.

ఆమె తల నిండా ఏవేవో ఆలోచనలు. ఎన్నాళ్ళో ఈ రహస్యం దాగదు. ఈ గుట్టు బైటపడితే తమ వంశానికి కళంకం.

ఆ మాటే అన్నారు సుందరం.

రాజుగారు చిన్ననవ్వు నవ్వేరు.

"మా వంశం సంగతి మీకు తెలుసు. మా బావాజీ మా మాట కాదనరు. మీకా బెంగ అక్కర్లేదు." దగ్గరకు తీసికొని కంత

మీ్మద ముద్దు పెట్టుకున్నారు.

సుందరం పరవశించిపోయారు.

భగీరధ వర్మగారికి పెళ్ళి సంబంధం నిశ్చయమైంది. పెళ్ళివారంరోజులువుంది. సుందరానికి అప్పటికి మూడోనెల. రాజు గారిని కలవటం కష్టమైంది సుందరానికి. ఆఖరికి రెండ్రోజుల తర్వాత గులాబీ తోట విడిది గృహంలో.

"మిమ్మల్ని నేను విడవలేను. అలా గని పెద్దవారిమాట మన్నించకండా వుండ లేను. ప్రేమ మనది. పెళ్ళి వారికోసం.... సంప్రదాయం కోసం....పరువుకోసం.... అయినా మీకు ఏలోటూ రాకండా చూసు కుంటాను...."

"అయితే నన్ను వుంచుకుంటా రన్న మాట....." ఆ మాటకు రాజుగార్నించి జవాబు లేదు.

"అయితే మా బావాజీకి తెలిస్తే.... మీరు మా బావాజీతో చెప్తే బావుంటుంది" అలాగేనన్నట్టుగా తలూపేరు రాజుగారు.

ఆ తర్వాత భగీరధవర్మగారు సుందరం నాన్నగారితో మాట్లాడ్డం. ఆయన చేతకాక కోపంతో విలవిల్లాడ్డం. శాంతంగా ఆలో చించాక ఒప్పుకోవడం. నలుగురిలో పడ కండా తప్పుకోవడం. ప్రశాంతంగా రాజు గారి పెళ్ళి వేరే అమ్మాయితో జరగడం అంతా అయిపోయింది.

కానీ సుందరం రాజుగారి ఉంపుడు కత్తెగా మిగిలిపోయింది. అప్పుడే సుంద రానికి తెల్పొచ్చింది. ఒక తప్పు ఎంత చీకటి అగాథంలోకి తోసివేస్తుందో, ఒక వెన్నెల బలహీనత ఎంత వూబిలోకి లాక్కుపోతుందో, కలల ఎండమావి చుట్టూ తిరిగితే ఎడారిలో ఒంటరిలా మిగిలి పోవడం తప్ప మరేమీ మిగలదని అప్పుడే నిజంగా, అప్పుడే తెల్సింది.

ఆ తర్వాత ఆనోటా, ఈనోటా పైకి పాక్కింది.

ఎవరూ బైటకనరు. వెక్కిరించలేరు. కానీ లోపల్లోపల ముసుగుల్లో మనసు విరి చేసే మాటలు.రంపపు కోతలు.

ఇన్నీ భరించింది సుందరం.

గున్నమ్మగారు అనబడే సుందరానికో కూతురు.

పేరు చంప.

భగీరధ వర్మగారికో కొడుకు వెంకట పతి.

చంప బాగుంటుంది. అందాన్ని ఆర డుగుల పోతపోసినట్టుగా వుంటుంది. ముదిపీల లావణ్యం, పూతచుట్టల మెత్త దనం. సౌకుమార్యం ఆ అమ్మాయిని చూస్తే జ్ఞాపకాని కొస్తాయి. అప్పట్లో


పాల్ నురుగల
సైన్యం రావాలి!
మురికిపై దాడిని
చేయాలి!!




మురికి, జిడ్డు, మరకలపై పాల్ నురుగుల దాడి ప్రారంభం కానివ్వండి! పాల్ నురుగుల సైన్యాన్ని రంగంలోకి దిగనివ్వండి!! మురికి జిడ్డు మరకలతో అవి కలియబడడం చూడండి. వాటిని సమూలంగా నాశనంచేసి, తళతళలాడే స్వచ్ఛమైన తెల్లని బట్టలు మిగులుతాయి.



మురికిని నాశనంచేసే కోట్లాది నురుగుల బుడగలు యిముడ్చుకున్నదే – పాల్ డిటర్జెంటు బిళ్ళ.

ఉత్పత్తిదారులు:
అల్ట్రా మరైన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
రాణిపేట, తమిళనాడు

దివాణంలో రెండుజతల పార్శీ గుర్రాలుండేవి అవి నిలువెత్తుగా నిలబడితే మనుషుల్ని తింటాయా అన్నట్టుండేవి. నునుపుగా, కుచ్చులాడిస్తూ, సకిలిస్తే ఒకపక్కగా ముచ్చట, రెండోపక్క భయం.

అలా వుంటుంది చంప.

గాంభీర్యానికి, వర్చస్సుకి పెద్దరాజుగారిని పోలింది. రూపురేఖలకు వాళ్ళ 'అమ్మయ్య'ని పోలింది. కొంత మందిని చూస్తే ఆకలెయ్యదు. వాళ్ళ నీడన కొండంత తృప్తి. అంతులేని తనివి. కానీ వాళ్ళు మనకేంవీ అవరు. అలాగే ఆ అమ్మాయి కళ్ళను చూస్తే మాత్రం మన బాధలన్నీ మరచిపోతాం. ఆ కనురెప్పల నీడల్లో ఎంతోహాయి. తమలపాకు చిగురులా ముక్కు. పండిన తమలపాకుల్లా పెదవులు. ఎండిన తమలపాకుల్లా బుగ్గలు, తమాలతీగలా నడుము ఫలానాగా వుంటుందంటే ఉపమానం సిగ్గు పడుతుంది.

ఎందుకంటే సాధారణంగా అమ్మాయిలు బాగుంటారు. వాళ్ళని చూసి కవిత్వం రాయడానికికారణంఅదే. వాళ్ళని చూస్తున్నపుడు ఎప్పుడూ ఎడ తెగని పరిమళాల్ని పంచే పువ్వులు, అంతులేని బరువుల్ని మోసే మేఘాలు, కుప్పపోసిన మంచి గంధం, చల్లిన పన్నీరు, నిన్నరాత్రి వచ్చిన కలలూ గుర్తుకొస్తాయి.

అందులోనూ రాజులమ్మాయిలు మరీ బాగుంటారు. మాటలోను, మర్యాదలోను, మనసులోను అన్నిటా గొప్పవాళ్ళు వాళ్లు. ఇన్ని గొప్పలున్న చంప అంచేతే బాగుంది.

వెంకటపతీ బాగుంటాడు. బాగుండడం అంటే ఉల్లాఫ్గా పెద్దలు సంపాదించి పెట్టిన సొమ్ముతో పెరగడంఅంటేఅతన్ని చూస్తే తెలుస్తుంది. థార్ ఎడారిలో ఒంటెలాగా వుంటాడు. పెద్ద పెద్ద మీసాలు. నచ్చిందాన్ని దేన్నీ వదులుకునే రక్తం కాదది. అంచేతే పౌరుషాలు, ప్రతాపాల పేరుతో రాజులు శిథిలాల్లో మిగిలేరు.

* * *

నిన్నటివరకూ దివాణం మౌనంగా వున్నది.

ఇవాళ చాలా సందడిగా వుంది. దానికారణం ఓ నెల్రోజులు చినబాబు ఇంట్లో లేకపోవడమే. ఆయన ఏదో క్రికెట్ మేచ్‌కి కలకత్తా వెళ్ళి ఇవాళే వచ్చాడు. అతన్తోపాటు అతని మందీ, మార్బలం కూడా వున్నారు.

ఆ సాయంత్రం చినబాబు గదిలో అవినాష్, మధు, మాధవ్, దాట్లబాబు, సుభద్రం, సాంబడూ వున్నారు.

గదిమధ్యలో నెత్తురుచావ పరిచినట్టుగా ఎర్రటి కార్పెట్ పరచివుంది. దానిపైన గ్లాస్ టీపాయ్, అటూ,యిటూ యెర్రటివి దివాణం కుర్చీలురాబందుల్లాగా వున్నాయి.

ఆ గాసు టీపాయ్‌మీద అందమైన అమ్మాయిల్లా సున్నితంగా సన్నపాటి గ్లాసులు అంచక్కా వున్నాయి. అటుపక్క ఓ రెండు పీటర్‌స్కాట్ ఫుల్ బాటిల్స్ 'దర్జా'గా వున్నాయి.

ఓ పక్క అసలుసిసలైన అడవిపంది మాంసం వాసన మరీ ఘాటుగా వుంది. మిగతా సరంజామా సరేసరి.

కుమారరాజాగారు కులాసాగా త్రిబుల్ ఫైవ్ వెలిగించి "కానీండి"సౌంజ్ఞ చేశాడు.

దాట్లబాబు ముందు మందుని ఆవిష్కరించాడు.

సుభద్రం దాన్ని 'జాతి'కి అంకితం చేశాడు. తెల్లని గ్లాసుల్లో 'జాతీయం' రాజకీయ నాయకుడిలాగా వుంది.

అంగరూ తలో గ్లాసుని అందుకున్నారు.

దాట్లబాబు మేంగో పికిల్ అందుకున్నాడు.

అవినాష్ ఏపిల్‌ని అందుకుని కసుక్కున కొరికాడు.

మధు, మాధవ్ చిప్స్ తీసుకున్నారు.

సాంబడు ఆబగా 'మీట్ కట్'ని నోట్లో పెట్టుకున్నాడు.

సుభద్రం,జాతీయంలో కొంచెం 'కింగ్ ఫిషర్'ని కలుపుకొని, నెమ్మదిగా 'సిప్' చేసున్నాడు. 'బాగుంది' గటిగా లొట్టలేసి అన్నాడు సుభద్రం

రెండో రౌండూ, మూడో రౌండూ అయినాయి. చాలాసేపు ఎవరూ మాట్లాడలేదు.

మాధవ్ మాత్రం వుండుండి బూతు జోక్స్ పేలుస్తున్నాడు. అంగరూ నవ్వుతున్నారు.

"ఒరే బాబూ....మన పాటీని రోజ్ గార్డెన్‌లో పెట్టుకుంటే బావుండేది...." అవినాష్ అన్నాడు.

"ఎందుకూ....గుంటకోసమా...." మధు.

"కాదు....నీ....కోసం...." అందరూ నవ్వేరు

"అది కాదు.... భాయీ.... ఇంత ఎరేంజ్ చేసుకున్నాక ... అది ....లేకపోతే మరూ.... ఏఁవిటి ?"

"హేఁవి... టీ....ల్లేదు....' సుభద్రం అన్నాడు.

చినబాబు ఏం మాట్లాడడం లేదు. గప్‌చుప్‌గా సిప్ చేస్తున్నాడు.

ఆ సమయం—

చుట్టుపక్కలంతా నిశ్శబ్దంగా వుంది.

పెద్దరాజుగారు వూళ్ళోలేరు.... ఆయన ఎమ్మెల్యేల కాన్ఫరెన్స్‌కి రాజధానివెళ్ళేరు అమ్మగారు ఏదో మూల మామూలుగా వున్నారు.

చినబాబు గదిలో మాటలు, కేకలు, పాటలు, మందు వాసన తప్పించి దివాణం అంతా నిశ్శబ్దంగావుంది.

"ఆ...రోజు...,ఒన్స్ ఏ బ్లూ మూన్.. ఆ రోజు ....ఇన్‌దట్ రోజ్ గాడెన్.... రో....జ్...." ఆ విషయం మత్తుగా జ్ఞాపకానికొచ్చి అవినాష్ విలవిల్లాడేడు.

విలవిల్లాడిన అవినాష్‌లాగే అందరూ విలవిల్లాడేరు.

"ఆ అమ్మాయి....పే....రు....అఁ.... కళ్యాణి ....కళ్యాణి...."

"అబ్బా....రేపకు...ఆ జ్ఞా..పకాన్ని అది గాయమై గుచ్చుకుంటుంది మదిలో.. బాధై పీకుతుంది ....ఎదలో...." పొయిటిక్‌గా అన్నాడు మాధవ్.

మత్తుగా తాగి తోటమాలి కూతురి మీద పడి కోరిక తీర్చుకుని రాక్షసంగా ఆనందాన్ని అనుభవించిన వీళ్ళకి ఆ రాత్రి సంఘటన హుషారైన 'కిక్' ఇచ్చింది. కానీ మితిమీరి తాగడంవలన మస్తుగా బూతు కబుర్లు చెప్పుకుని మతుగా నిద్రలోకి జారుకున్నారు.

నిలదొక్కుకున్నవాడు ఒక్క చినబాబు మాత్రమే

గదంతా మసక మసగ్గా వుంది. గది గోడల మీద నాలుగు వేపులా నల్గురి బోసి అమ్మాయిల చిత్రాలున్నాయి. వాళ్ళు చాలా 'సెక్సీ'గా బహు ఆకలి చూపుల్తో. ప్రపంచాన్ని శాసించటానికి సిద్ధంగా వున్నట్టుగా పొగరుగా వున్నారు.

అందులో ఒకటి తైలవర్ణ చిత్రం. ఆ చిత్రం ఓ చిత్రకారుడిచేత పెదరాజు గారికి ప్రెజెంట్ చేయబడింది ప్రత్యేకంగా.

బట్టలిప్పుకుని బోర్లా పడుకుని చూస్తోంది. ఆ సమయంలో ఆ అమ్మాయి గుండెత్తులూ, పిరుదుల వల్లాలూ, కళ్ళల్లో కోరిక అంచక్కా మలచబడి సన్యాసం తీసుకోడానికి వెళ్దామనుకుంటున్నవాడు, ఆ దృశ్యం చూస్తే గబుక్కున సంసారైపోతాడన్నదానికి నిదర్శనంగా వుంది.

ఆ చిత్రాన్నే తదేకంగా కళ్ళు నులుముకుని చూశాడు చినబాబు. ఆ చిత్రాన్ని చూస్తున్నపుడు అతనికి చిత్రమైన జ్ఞాపకాలు గుర్తొచ్చాయి. ఎంతమందో అమ్మాయిలు.. డబ్బు తీసుకున్న అమ్మాయిలు అందమైన గెస్టుహౌస్ పరుపుల మీదకి 'పడక'లుగా వచ్చిన గజిటెడ్ ఆఫీసర్స్

పెళ్ళాలు, తనకు నచ్చి తను బలవంతం చేసిన అమ్మాయిలు, కాలేజీ అమ్మాయిలు, వూర్లో ఆ మాత్రం ఈ మాత్రం అందం వున్న అమ్మాయిలు, వాళ్ళతో గడపిన రాత్రులు అన్నీ గుర్తుకు వచ్చేయి.

అప్రయత్నంగా అతను ఆడదాని మీద 'ఆకలి బాధ'కు లోనయి 'హేంగోవర్' లాంటి తలనొప్పికి బానిసై గదిలో వుండ లేక గదిబైటకు వచ్చేడు.

ఆ సమయంలో ఆకాశంలో అక్కడక్కడ చాలా తక్కువగా చుక్కలున్నాయి. పిట్టగోడ పక్కనుంచి చేతులు కట్టుకుని నడుస్తూ ఓ గదివేపు అప్రయత్నంగా చూశాడు నైటుబల్బు వెలుగుతోంది.

నెమ్మదిగా నడచివెళ్ళి తలుపు తోశాడు. లోన ఆ గదిలో ఓ పెద్ద పందిరి మంచ మీమ్మద ఆ అమ్మాయి నిద్రపోతోంది. ఆ పక్కన యింకో మంచమీమ్మద ముసుగేసుకుని యింకోవ్యక్తి నిద్రపోతున్నారు.

వెళ్ళాలో, వుండాలో తెలీక చినబాబు కొంతసేపు తలుపు రెక్కని పట్టుకుని లోనకెళ్ళాడు.

"ఎవరూ ...." గతుక్కుమన్నాడు చినబాబు.

పలకలేదు.

గబుక్కున లైటు వెలిగింది. మత్తు కళ్ళకి ఆ వెలుగు చురుగ్గా తగిలింది.

"మీరా ...." ఆశ్చర్యంగా చూసింది. ఆ చూపులు ఎంతోసేపు నిలవలేదు. గబుక్కున చినబాబు ఆ అమ్మాయి చెయ్యి పట్టుకుని వరండా మీదికి లాక్కొచ్చి గదబైట గెడపెట్టి నోరు నొక్కి తన గదిలోకి గబగబా లాక్కుపోయాడు.

అదంతా ఒక్క నిమిషంలో జరిగిపోయింది.

చినబాబు దుర్మార్గం, అతని కామాంధతకు బలైన కన్నెల కథలు అన్నీ ఆ అమ్మాయికి తెల్సు. కానీ ఈ పరిస్థితిలో ఈ నిస్సహాయతకు ముఖాన్ని తిప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

ఆ ఏడుపు వినే పరిస్థితిలో చినబాబు లేడు. వారించే ప్రయత్నం చేసింది. కాని వినే ప్రయత్నంలో లేడు.

"మీకు తోబుట్టువునౌతాను...." ఆఖరుసారిగా అన్నదా అమ్మాయి.

"వాట్ నాన్సెన్స్.... తోబుట్టువు.... అలాంటి సిల్లీ సెంటిమెంట్స్ నాకులేవు.. నువ్వు ఆడదానివి.... నేను మగాణ్ని.... దట్సాల్.... అంతే...." మరింక అతను మాట్లాడలేకపోయి ఆమెమీద పడిపోయాడు.

ఆ తర్వాత చాలాసేపటికి ఆ అమ్మాయి నెమ్మదిగా లేచి తన గదిలోకి వచ్చింది. గదిలో పడుకోబోతూ ఆ పక్కమంచమీమ్మద కూర్చుని ఏడుస్తున్న తల్లి సుందరాన్ని చూసి, మంచమీమ్మద నిలువుగా పడిపోయింది.

ఇలాటివి మామూలే అన్నట్టుగా మర్నాడు తెల్లవారింది. చినబాబు మాత్రం మర్నాడు ఎక్కడో క్రికెట్ మేచ్‌కి మందీ మార్బలంతో వెళిపోయాడు.

రెండ్రోజుల తర్వాత పెద్దరాజుగారు హైద్రాబాదు నుంచి వచ్చేరు. ఆయన కోసం వచ్చే మనుషులు. వాళ్ళ హంగామాతో పగలంతా గడిచిపోయింది. ఆ రోజు రాత్రి ఆయన తీరుబడిగా పైడాబా మీద నైట్‌క్వీన్ మొక్కలపక్క గోడ వారగా ఈజీచైర్లో కూర్చున్నారు.

ఆయన ఆ సమయంలో చూడకూడని దృశ్యంచూసి ఆశ్చర్యపోయారు. చాలా ఏళ్ళ తర్వాత ఒక లోగిట్లోనేవున్నా కనబడని వ్యక్తి సుందరం.

తడబాటు పడ్డారు.

గ్లాసులోని విస్కీని గడగడా తాగేసి నిలదొక్కుకున్నారు.

"మీరా.... ను.... వ్వా...." గాభరాగా అన్నారు. పెళ్ళయిన తర్వాత కొన్ని రోజులు సుందరంతో గడిపేరు. ఆ తర్వాత పాత మోజుపోయి దాదాపుగా విడిచిపెట్టేశారు. లోగిట్లో వున్న అందర్లాగే, లోగిలిని ఆశ్రయించుకుని బ్రతుకుతున్న అందర్లాగే సుందరం, పిల్లా గడిపేరు. అందర్లాగే సుందరం చంప బాగుకోసం నానా చాకిరీ చేశారు. కందాయిల్లు దగ్గిర్నించి ఇంటి పనంతా ఆమెది. ఎప్పుడో మామూలుగా అందరి మధ్యా గడపడం తప్ప నిజంగా ఏ విలువా, గౌరవం, ప్రత్యేకతా లేని బ్రతుకు.

"మీకో విషయం చెప్పడానికొచ్చాను." చీకట్లో పిట్టగోడ పక్కన నిలుచున్న ఆమె ముఖంలో ఏ భావమూ ఆయనకు కనబడలేదు.

ఒక్కొక్కప్పుడు తనని తాను నిలదొక్కుకునే ప్రయత్నం చేసినా, కొన్ని సమయాల్లో మాత్రం ఆయన నిలదొక్కుకోలేడు. దానిక్కారణం సుందరం విషయంలో ఆయన చేసిన ఘోరమైన తప్పు అంచేతే సుందరంతో సూటిగా మాట్లాడలేకపోతున్నాడు

"చెప్పండి...."

"ఇది బావుందా...."

"ఏవిటి...."

"బాబు చేసిన పని...."

"ఏం చేశాడు...."

ఆ విషయం చెప్తున్నప్పుడు సుందరం


నష్టతకోరే నవలాప్రియులకు వైవిధ్యంగల మానూతన నవలా సుమాలు
జనవరి '82 విడుదల!
అలల కడలి ...... 17.00
యర్లగడ్డ సరోజినీదేవి
వచ్చీరాని వయసు. / ప్రేమ మైకం ... 15.00
మృత్యోర్మా / అమృతంగమయ ... 13.00
(ఆంధ్రప్రభ సీరియల్)
ఇచ్ఛాపురపు రామచంద్రం
ప్రేమమయి ..... 12.00
ఓ. భవానీకృష్ణమూర్తి
ఈ పాపం ఎవరిది? ... 16.00
(ఆంధ్రప్రభ సీరియల్)
ఎస్. వివేకానంద
నల్లమల్లి (ఆంధ్రప్రభ సీరియల్) .. 10.00
అనుభూతీ - అనుబంధం .. 10.00
(ఆంధ్రపత్రిక సీరియల్)
పొడుగంటి రామచంద్రమూర్తి
డాక్టర్ సుమలత ..... 13.00
అడపా బాపనయ్య
కన్నీటి కడలిలో / పన్నీటి జల్లు ..... 12.50
పెన్నేరు పాప
ప్రేమకిరణాలు ..... 14.50
లల్లాదేవి
మౌనరాగాలు ... 9.00
ప్రయాగ రామకృష్ణ
అమలిన శృంగారం ..... 15.00
(A STUDY IN PSYCHOLOGY OF SEX)
డా॥ జి.వి. పూర్ణచందు
గమనిక: కావలసిన పుస్తకం ధరలో 1 రూపాయి తగ్గించి M. O చేస్తే ఆ రూపాయికి V. P. లో పంపుతాము.
PHONE: 63322
శ్రీమహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, విజయవాడ-2

ఏ ఉద్రేకాన్నీ ప్రదర్శించలేదు. మామూలుగానే చెప్పలేదు.

"దీనికేం చెబుతారు...."

"బాబు ఇలా చేశాడని.... నే... నను కోను...." చాలా సేపటి తర్వాత అన్నారు.

"అవును.... మీరనుకోరు.... పెద్దల్లో లేనివి పిల్లల్లో వెతికితే మాత్రం ఏం లాభం...." ఆ మాటకి మాత్రం ఆయన ఉలిక్కిపడ్డారు. కోపం వచ్చింది.

"ఈ కాలంలో ఇదేం తప్పు లేదు. పూర్వంలా శీలాన్ని పట్టుకునే గడిపే రోజులు పోయాయి.... రోజులుమారాయి. ఆ కోరిక మానవ సహజం.... అంచేత.. ప్రపంచంలో రకరకాల వింతలు చూస్తున్నాం.... ఇలాంటివి మామూలే...." సాదాగా అన్నారాయన.

"ఇప్పుడు లేవు... మరెప్పుడు.. అప్పుడు మీరు చేసిన పనేమిటి పరువు.... ప్రతిష్ట కోసం నా బతుకును నాశనం చెయలేదా.. ఈనాడు మీ అబ్బాయి వావి.... వరసల్లేకండా...."

"మీరు మితిమీరుతున్నారు...."

"అవును మీరు చేసిన ప్రతి పనికీ ఔనంటే సరి.... లేకపోతే మితిమీరడమే కదా.... అదేగదా దివాణం ఘోషా...."

కొంతసేపు మాటల్లేవు.

తర్వాత ఆయనే అన్నారు:

"కొన్ని మనం అనుకోకండా.. జరుగుతాయి.... అలాంటి రహస్యాలు మనం పెద్దవాళ్ళం దాచుకోవాలి.... అంచేత.... నలుగురికీ తెలిస్తే మన గౌరవం.. సంప్రదాయం.... పరువు.... అన్నీ పోతాయి.... మనం నవ్వులపాలౌతాం.... దీన్ని ఎలాగోలా బైటకు రాకండా చూడండి...."

"అంతేనా...."

"అంతే... లేకపోతే.. నేనేంచెయ్యాలి. ఎందుకంటే యిదరూ వయసులో వున్నారు తప్పు యిద్దరిదీనూ.... అంచేత... మీరు.." ఇంకేదో అనబోయారాయన.

"ఇది యిద్దరూ కల్సిచేసిన తప్పుకాదు వెంకటపతి చేసింది బలాత్కారం.... తోడు నీడ. ఆసరాలేని బతుకులో రాక్షసంగా నిప్పులు పొయ్యడం...."

"ఇష్టమైనా బలాత్కారమైనా ఒహటే...."

"నేను మిమ్మల్నే నమ్మేను.... నా బతుకు ఏనాడో బుగ్గయిపోయింది.... ఆ ఒక్క నలుసుకోసం ఇక్కడ నానా అగచాట్లతో బతికేను.... ఇప్పుడు మీరు దాని బతుకులో కూడా నిప్పులు పోశారు... నాశనం చేశారు... దాని ఏడుపు మీకు తగలకపోదు.... మీ దివాణం.... మీ ఘోషా.... మీ మర్యాద.... మీ అంతస్తులు మీ పొగరు...." గుండెల్లో రగిలిన బాధ గొంతులోంచి మాటల్లా దూసుకొస్తున్నాయి.

సుందరం చెంప 'ఛెళ్' మంది.

"మీరు.... వెళ్ళడం.... మంచిది...." అరుస్తున్నట్టుగా అన్నారు భగీరథవర్మ. ఆ మాటతో ఆమె ఎంతోసేపు అక్కడ నిల్చోలేదు.

కొన్నాళ్ళ తర్వాత ఓ రోజు క్రికెట్ మేచ్ నుంచి చినబాబు వచ్చేడు. అతను అన్ని విషయాలూ మర్చిపోయినట్టుగా మామూలుగానే వున్నాడు.

ఆ రాత్రి చినబాబు గదిలో అవినాష్, మధు, మాధవ్, దాట్లబాబు, సుభద్రం, సాంబడు వున్నారు.

గది మధ్యలో నెత్తురుచాప పరచినట్టుగా ఎర్రటి కార్పెట్ పరచి వుంది. దానిపైన గ్లాస్ టీపాయ్. అటూ ఇటూ ఎర్రటివే దివాణం కుర్చీలు రాబందుల్లాగా వున్నాయి.

పీటర్ స్కాట్ ఫుల్ బాటిల్స్ బోసి అమ్మాయిల్లా వున్నాయి.

ఓ పక్క అసలు పిసలైన అడవిపంది మాంసం వాసన 'రమ్ము'గా వుంది.

కుమార్రాజా కులాసాగా ట్రిబుల్ ఫైవ్ వెలిగించి 'కానీండి' అని సౌంజ్ఞచేశారు.

ఒకటి, రెండు, మూడు రౌండ్లు అయినాయి.

టేప్ రికార్డర్‌లోంచి రూనా లైలా కేరెక్కిస్తోంది. అవినాష్ "ఎల్విస్ ప్రీస్లీ" గురించి చెబుతున్నాడు. మాధవ్ "36, చౌరంఘీలేన్" కథని స్క్రీన్ ప్లే సహా చెప్తున్నాడు. మధు మధ్య మధ్యన జోకులు. సాంబడూ, సుభద్రం, దాట్లబాబూ వీరశ్రోతలై పోయారు.

కొంతసేపు గడిచాక దాదాపు అందరూ 'ఔట్' అయిపోయారు. కుస్తీలు, కరాటేలు, ధ్వన్యనుకరణలు, సంగీత కార్యక్రమాలూ అన్నీపోయి అందరూ తలో చోట దొర్లుతున్నారు. ఒక్క చినబాబు తప్ప. అతనెందుకో యివాళ రెండో రౌండుతోనే ఆగిపోయాడు. అతని చూపులు బట్టలిప్పుకుని బోర్లా పడుకుని తొంగి చూస్తున్న అమ్మాయి గుండెత్తులవేపు, పిరుదుల పల్లాలవేపు వున్నాయి.

అతనికి ఆ సమయంలో చంప జ్ఞాపకానికొచ్చింది. బైట వరండా మీదికొచ్చాడు. గబగబా అడుగులేసుకుంటూ ఆ గదివేపు నడిచాడు. లోన గడియవేసి వుంటటం వలన వెంటనే తెరుచుకోలేదు. మునివేళ్ళతో తట్టాడు.

తలుపు తెరుచుకుంది.

మసక చీకటి.

ఎదురుగా చంప.

నగం మత్తులో ఆ అమ్మాయి భుజం గట్టిగా పట్టుకున్నాడు. ఆ సమయంలో వెంకటపతి చెంపమీద గట్టిగా తగిలిన చెంపదెబ్బకి మసక మసగ్గా కళ్ళు చిట్లించి చూశాడు.

ఏమీ కనబడలేదు.

శక్తినంతా కూడదీసుకుని ఆమెను గది బైటకు లాగడానికి ప్రయత్నించాడు. కానీ లాగలేకపోయాడు. కారణం వెంకటపతి కడుపులో దిగబడిపోయిన పాతకాలం చురకత్తి.

"చస్తే.... కానీ.... బుద్ధిరాదు...." ఆ గుర్తు.... గుర్తు పట్టేడు. వెంకటపతి విలవిల్లాడాడు. కానీ చురకత్తి అతని కడుపులో లోతుగా దిగబడినపుడు చిమ్మిన నెత్తురు చివ్వున ఎగిసింది. అదే సమయంలో వెంకటపతి భయంకరంగా 'కేక' వేశాడు. ఆ కేక తర్వాత ఆ లోగిలంతా ఓ నవ్వుతో ప్రతిధ్వనించింది. ఆ అర్ధరాత్రి సమయంలో ఆ నవ్వు చాలా వికృతంగా వుంది.

---

## అంకితం -

అప్పుడెప్పుడో విజయనగరంలో మిత్రుడు కొడవంటి కాశీపతిరావుతో కల్సి వెళ్ళినప్పుడు చూశాను—

ఆ తర్వాత, ఒక రోజు విశాఖ అలకాపురిలో మిత్రుడు పెమ్మరాజు గోపాలకృష్ణ ఆ వార్త చెప్పినపుడు—

ఎంత విలవిల్లాడేను.

నేనంటే ఎంత అభిమానం ఆయనకు. అయినా నేనాయన్ని కలవలేకపోయాను. అందుకే—

రుద్రాభట్ల నర్సింగరావూ—

అంకితం ఇది నీకే.

